GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 321 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 13-07-2024 | పేజీలు : 3

కాన్వాయ్ ఆపి వినతులు స్వీకరించిన సిఎం చంద్రబాబు

టీ మీడియా, జూలై 12, ఉండవల్లి (గుంటూరు) :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్ ఆపి సామాన్య ప్రజలను కలిశారు. శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసం నుంచి సచివాలయానికి వెళుతున్న సమయంలో కరకట్టపై ఉన్న ప్రజలను చూసి తన కాన్వాయ్ ను ఆపారు. సమస్యలపై వినతులు అందించేందుకు వచ్చిన ప్రజలను పిలిచి మాట్లాడారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన పలువురు తమ సమస్యలు చెప్పుకున్నారు. అనంతరం వారి నుండి వినతిపత్రాలు తీసుకున్నారు. సమస్యలను పరిష్కరిస్తానని సిఎం చంద్రబాబు నాయుడు స్వయంగా కారు దిగి వచ్చి హామీ ఇవ్వడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.

అన్నదాతల అభిప్రాయాల మేరకే రైతు భరోసా

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- అభిప్రాయ సేకరణలో క్యాబినెట్ సబ్ కమిటీ

టీ మీడియా, జూలై 12, వనపర్తి బ్యూరో :

రాష్ట్ర వనరులు, సంపదను ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని, ప్రజలు, రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ కష్టార్జితం నుంచి చెల్లించిన పన్ను, వివిధ రంగాల ద్వారా ప్రభుత్వానికి సమకూర్చిన ఆదాయం ద్వారా ప్రజల కష్టానికి న్యాయం చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతు సంక్షేమం కోసం స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళదామని అన్నారు.రైతు భరోసా పథకంలో రైతులకు లబ్ధి చేకూరే విధంగా రైతులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలలో నిపుణులు, వివిధ వర్గాల వారి అందరి అభిప్రాయాలు, సూచనలు తీసుకొని రైతు సంక్షేమం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజల ఆలోచనను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రజా రంజకంగా పాలన సాగించడం జరుగుతుందని, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో కష్టాలకు ఓర్చి, చెమటోడ్చి పంట పండించే రైతుకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న మరో కమిటీ సభ్యుడు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హాజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులను రాజు చేయాలనే చిత్తశుద్ధి తో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందన్నారు రైతుల అందరి అభిప్రాయానికి అనుగుణంగా రైతు భరోసా పై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. పంద ఎకరాల భూస్వాములకు, పోరంబోకు, కొండలు, గుట్టలు, లే అవుట్లు అయిన వాటికి సైతం రైతు భరోసా ఇవ్వాల వద్ద అని మీ అభిప్రాయం చెప్పల్సిందిగా రైతులను సూచించారు. రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడే నాటికి 8 లక్షల కోట్లు అప్పు ఉన్నదని, రైతులకు న్యాయం చేయాలి, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రైతుల అభిప్రాయం మేరకు రూపొందించాలని రైతు భరోసా అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు 90 శాతం కు పైగా ఉన్నారని వారందరికీ రైతు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఎవరైతే ఆర్థికంగా బాగున్నారో అలాంటి రైతులు స్వచ్ఛందంగా రైతుభరోసా వదులుకోవాలని సూచించారు.అనంతరం రైతుల అభిప్రాయాలను మండలాల వారీగా, జిల్లాల వారీగా అడిగి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఇందులో అత్యధిక మంది రైతులు ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకొని వాటికి 10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని సూచించారు. కష్టపడి పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలి తప్ప వందల ఎకరాలు ఉన్నవారికి, ఇప్పటికే వెంచర్లు అయిన వాటికి, కొండలు, గుట్టలకు, ఇంకం ట్యాక్స్ పరిధిలో ఉన్న వారికి రైతు భరోసా ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. కౌలు రైతులకు సైతం రైతు భరోసా ఇవ్వాలని అదే సమయంలో రైతుకు సైతం ఇవ్వాలన్నారు. సబ్సిడీ పై నాణ్యమైన విత్తనాలు ఎరువులు యంత్రాలు ఇవ్వాలని అదేవిధంగా రైతు భరోసాతో పాటుగా పంటకు అదనంగా బోనస్ చెల్లించాలని కొంతమంది రైతులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. మరికొంత మంది రైతులు మాట్లాడుతూ రైతు భరోసా కు బదులుగా పంట గిట్టుబాటు ధరకు అదనంగా బోనస్ చెల్లిస్తే రైతులు వ్యవసాయంపై ఎక్కువ దృష్టి పెడతారని సూచించారు.కమిటీలో రైతులు ఇచ్చిన సలహాలు, సూచనలు శాసన సభలో పెట్టీ చర్చించి, చట్ట సభ ద్వారా తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందనీ కమిటీ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. ఒక కుటుంబంలో 10 ఎకరాల భూమి ఉన్న రైతుల వరకు రైతు భరోసా ఇవ్వాలని మెజారిటీ రైతులు అభిప్రాయాన్ని తాను గౌరవిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కే. రాజేష్ రెడ్డి, అచ్చంపేట నుండి వంశీకృష్ణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గద్వాల నుండి కృష్ణ మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, మహబూబ్ నగర్ కలెక్టర్లు విజయెందిరా బోయి, వనపర్తి కలెక్టర్ సంచిత్ గంగ్వార్, నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, నారాయణ పేట కలెక్టర్ సీక్త పట్నాయక్, అదనపు కలెక్టర్లు, రైతులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు హాజరయ్యారు.

రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పంటసహాయం ఏ విధంగా చేస్తే బాగుంటుంది అనే అభిప్రాయం స్వయంగా రైతుల నుండి సలహాలు తీసుకోడానికి క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు రైతుల ముందుకు వచ్చారని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. క్యాబినెట్ సబ్ కమిటీ రైతు భరోసా అభిప్రాయ సేకరణలో భాగంగా శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులతో వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో వర్క్ షాప్ నిర్వహించారు. మంత్రి తుమ్మల తో పాటు రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్లతో హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికినీ వ్యవసాయ రంగాన్ని, చిన్న, సన్నకారు రైతులను కాపాడుకునేందుకు, రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి కృషి చేస్తుందన్నారు. అయితే ఇది రైతు ప్రభుత్వం కాబట్టి రైతు భరోసా కార్యక్రమాన్ని ఏ విధంగా అమలు చేయాలి, ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి కౌలు రైతులకు ఏ విధంగా న్యాయం చేయాలి అనే విషయాలను రైతుల ద్వారా అభిప్రాయం స్వీకరించి, శాసన సభలో పెట్టీ అందరి ఆమోదంతో విధివిధానాలు ఖరారు చేయడం జరుగుతుందన్నారు.

బలమైన వ్యవస్థగా 'హైడ్రా' ఉండాలి..

అధికారులకు సీఎం రేవంత్ సూచన

టీ మీడియా, జూలై 12, హైదరాబాద్ :

తెలంగాణ సచివాలయంలో హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్)పై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హైడ్రా విధివిధానాలపై చర్చ జరిగింది. హైడ్రా విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు.ఔటర్ రింగ్ రోడ్డు వరకు 2 వేల చదరపు కి.మీ పరిధిలో హైడ్రా విధులు నిర్వహించేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ఫ్లెక్సీలు తొలగించాలి. అపరాధ రుసుము వసూలు బాధ్యత హైడ్రాకు బదలాయించాలని ఆదేశించారు. జోన్ల విభజనలో పోలీస్ స్టేషన్ పరిధులు, అసెంబ్లీ నియోజకవర్గ పరిధులు పూర్తిగా ఒకే జోన్‌లో వచ్చేలా జాగ్రత్త వహించాలన్నారు సీఎం.నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినతరం చేసేలా అధ్యయనం చేయండని అధికారులను సీఎం ఆదేశించారు. హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మున్సిపల్ విభాగాల మధ్య ఎప్పటికప్పుడు సమన్వయం ఉండేలా చూడాలి. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలి. అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించండి. అసెంబ్లీ సమావేశాల్లోగా పూర్తిస్థాయి విధివిధానాలు రూపొందించండని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు.

సింగరేణికి గుడ్ న్యూస్

-బొగ్గు తవ్వకాలకు సహకరిస్తాం : ఒడిశా సీఎం

టీ మీడియా, జూలై 12, ఒడిశా:లోని నైనీ వద్ద సింగరేణి సంస్థ చేపట్టిన బొగ్గు గని ప్రాజెక్టులో తవ్వకాలు చేపట్టేందుకు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తికి ఒడిశా సీఎం సానుకూలంగా స్పందించారు. బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. అంతే కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ఉన్నతాధికారులను ఆదేశించారు.నైనీ బ్లాక్‌లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని కోరేందుకు శుక్రవారం భట్టి విక్రమార్క.. అధికారుల బృందంతో కలిసి ఒడిశా సీఎంను ఆ రాష్ట్ర సచివాలయంలో కలిశారు. ఒడిశా ముఖ్యమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి.. సింగరేణికి బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను వివరించారు.2017లోనే సింగరేణికి నైనీ గనులను కేటాయించారని తెలిపారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి తాడిచర్ల బ్లాక్, నైనీ బ్లాక్‌లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేసినట్టు వివరించారు.అటవీ, ప్రైవేటు భూములను సింగరేణికి బదలాయించాల్సిన అంశం పెండింగ్‌లో ఉందని, ఈ సమస్య పరిష్కారం అయితే సింగరేణి తవ్వకాలను ప్రారంభిస్తుందని చెప్పారు. నైనీ బ్లాక్‌లో తవ్వకాలు చేపట్టడం వల్ల ఒడిశా యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో రూ.600 కోట్ల వరకు ఒడిశా సర్కార్‌కు ఆదాయం సమకూరుతుందని వివరించారు. దీంతో భూముల బదలాయింపు, విద్యుత్తు, రహదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడి ఉన్నతాధికారులకు ఒడిశా సీఎం ఆదేశాలు జారీ చేశారు.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఉందా..లేదా..?

రేవంత్ ను ప్రశ్నించిన మాజీ మంత్రి హరీశ్ రావు

తక్షణం ఫండ్ రిలీజ్ చేయాలంటూ హరీశ్ లేఖ

టి మీడియా, జూలై 12,హైదరాబాద్ :

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఆగమ్య గోచరంగా మారిందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీష్‌రావు బహిరంగ లేఖ రాశారు. "రాష్ట్రంలోని పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి ఆర్థిక మద్దతును అందించాలని సహృదయంతో కేసీఆర్ తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ప్రారంభించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిషత్ పరిస్థితి అగమ్యగోచరం కావడం బాధాకరం. విద్య, స్వయం ఉపాధి, వేద విద్యకు ప్రోత్సాహం కోసం అమలు చేసిన వివిధ పథకాలు ఆగిపోవడం విచారకరం. అసలు బ్రాహ్మణ పరిషత్ ఉన్నట్టా? లేనట్టా?" అంటూ హరీష్‌రావు ప్రశ్నించారు.

కెసిఆర్ ప్రతి ఏటా రూ. వంద కోట్లు ఇచ్చారు..

సీఎంగా కేసీఆర్.. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కోసం ఏటా రూ.100కోట్లు క్రమం తప్పకుండా కేటాయించారని లేఖలో పేర్కొన్న హరీష్‌రావు.. పలు డిమాండ్లను ప్రస్తావించారు. "బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు గతంలో లాగానే నిధులు విడుదల చేయాలి. వార్షిక బడ్జెట్ లో ఏటా వంద కోట్లు కేటాయించాలి. బ్రాహ్మణ పరిషత్ పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి. విదేశీ విద్య పథకానికి దరఖాస్తు చేసుకొని, ఎంపికైన 300 మంది విద్యార్థులు ఇప్పటికే విదేశాల్లో చదువుతున్నారు. రూ.30 కోట్ల నిధులు తక్షణమే విడుదల చేయాలి" అని కోరారు.

ఫండ్స్ విడుదల చేయండి

బ్రాహ్మణ ఎంటర్ ప్రెన్యూయల్ స్కీం ఆఫ్ తెలంగాణ (బెస్ట్) కింద దరఖాస్తు చేసుకొని, ఎంపికైన 497 మందికి సంబంధించిన రూ.16 కోట్లు విడుదల చేయాలి. 706 మందికి ఫిజికల్ వెరిఫికేషన్ పూర్తి చేసి, 2023-24 సంవత్సరానికి దరఖాస్తు చేసుకున్న 1869 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించాలి" అని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

సీఎం కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టులో ఊరట

బెయిల్ విషయంలో అసలు ట్విస్ట్ ఇదే

టి మీడియా, జూలై 12,ఢిల్లీ:

కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. విస్తృత స్థాయి విచారణ కోసం ఐదుగురు సభ్యులున్న ధర్మాసనానికి కేసును బదిలీ చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం కేజ్రీవాల్?ను ఈడీ అరెస్ట్ చేసింది. అయితే 90రోజులుగా సీఎం కేజ్రీవాల్ జ్యూడీషియల్ రిమాండ్?లో ఉన్నారు. మార్చి 21న లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అధికారులు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్?ను అరెస్ట్ చేశారు. దానిపై విచారణ జరిపారు. అదే క్రమంలో ఆయన బెయిల్ కోసం అనేక సార్లు కోర్టును ఆశ్రయించారు సీఎం కేజ్రీవాల్. లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ప్రచారం నిమిత్తం 21 రోజుల పాటూ మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది ఢిల్లీ హైకోర్టు. అయితే ఆ బెయిల్?ను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేయాలని వేసిన పిటిషన్ ను కొట్టేసింది ఢిల్లీ హైకోర్టు. దీనిపై స్పెషల్ కోర్టులను ఆశ్రయించాలని సూచించింది. దీంతో కేజ్రీవాల్ తరఫు న్యాయవాదులు స్పెషల్ కోర్టులో పలుసార్లు బెయిల్ పిటిషన్?ను దాఖలు చేశారు. కానీ ఫలితం లేకుండా పోయింది. ఇక మధ్యంతర బెయిల్ ముగియడంతో పోలింగ్ ముగిసిన తర్వాత కౌంటింగ్?కు రెండు రోజుల ముందు జూన్ 2న తిరిగి తిహార్ జైల్లో కేజ్రీవాల్ లొంగిపోయారు.ఇదే ఢిల్లీ లిక్కర్ స్కాములో సీబీఐ కూడా సీఎం కేజ్రీవాల్?ను అదుపులోకి తీసుకుని విచారణ జరిపింది. ఈ తరుణంలో రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్.. బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పెషల్ కోర్టు సానుకూలంగా స్పందించి బెయిల్ ఇస్తే, ఢిల్లీ హైకోర్టు దానిని కొట్టేసింది. దీంతో సీఎం కేజ్రీవాల్ న్యాయవాదులు స్పెషల్ కోర్టు ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు కొట్టేయడాన్ని సవాలు చేస్తూ మరో బెయిల్ పిటిషన్?ను సుప్రీం కోర్టులో దాఖలు చేశారు. సీఎం కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ పిటిషన్?ను స్వీకరించిన సుప్రీం కోర్టు జూలై 12న కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈడీ, సీబీఐ తరఫు వాదనలను ఏకీభవించని సుప్రీం కోర్టు.. కేజ్రీవాల్ ప్రజాప్రతినిధి అని పేర్కొంది. ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసింది జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం. దీంతో పాటూ ఈ కేసును విస్తృత స్థాయి విచారణ నిమిత్తం ఐదుగురు సభ్యులు ఉన్న బెంచ్?కు బదిలీ చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. దాదాపు 90 రోజులపాటు తిహార్ జైలులో ఉన్న సీఎం కేజ్రీవాల్?కు సుప్రీం కోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్?తో స్వల్ప ఊరట లభించినట్లయింది.ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈడీ కేసుల్లో దాఖలు చేసిన పిటిషన్?పై మాత్రమే జోక్యం చేసుకున్న సుప్రీం కోర్టు.. సీఎం కేజ్రీవాల్?కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కానీ సీబీఐ కేసుల్లో సుప్రీం కోర్టు ఎలాంటి బెయిల్ మంజూరు చేయలేదు. దీంతో రిమాండులోనే కొనసాగనున్నారు సీఎం కేజ్రీవాల్. ఒక వేళ బయటకు రావాలంటే.. సీబీఐ కేసుల్లో కూడా మధ్యంతర బెయిల్ పిటిషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది. దానిని స్వీకరించి విచారణ జరిపిన తరువాత ఇచ్చే కోర్టు ఆదేశాలపై ఆధారపడి ఉంటుంది. అంతవరకూ కేజ్రీవాల్ బయటకు వచ్చేందుకు అవకాశం ఉండదు. ఇప్పుడు బెయిల్ మంజూరైంది కేవలం ఈడీ కేసుల్లోనే అన్నది గమనించాల్సి విషయం. మరి రానున్న రోజుల్లో సీఎం కేజ్రీవాల్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

పాలమూరులో కారు ఖాళీ..?

- ఇద్దరిలో ఒకరు జంప్..
- అదే బాటలో మరో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

టి మీడియా, జూలై 12,మహబూబ్‌నగర్:

ఉమ్మడి పాలమూరు జిల్లాలో గులాబీ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాభవం మూటగట్టుకున్న బీఆర్ఎస్.. అనంతర పరిణామాలతో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఉమ్మడి జిల్లాలో గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేల్లో ఒకరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, మిగిలిన ఒక్కరు కూడా త్వరలోనే పార్టీని వీడతారని జోరుగా ప్రచారం జరుగుతోంది. అదే నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీతో కలిసి అధికార పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారట..!

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ గెలిచిందే ఇద్దరు ఎమ్మెల్యేలు. వారిలో ఇప్పటికే ఒకరు కాంగ్రెస్ లో చేరారు. మరో ఎమ్మెల్యేతో పాటు, ఎమ్మెల్సీ సైతం అదేబాటలో ప్రయాణానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీంతో పూర్వపు మహబూబ్ నగర్ జిల్లాలో బీఆర్ఎస్ కు కోలుకోలేని షాక్ తగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. అసలే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో దారుణ ఓటమితో కుంగిపోయిన బీఆర్ఎస్ శ్రేణులకు వేగంగా మారుతున్న ఈ రాజకీయ పరిణామాలు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి.

సీఎం రేవంత్ రెడ్డి-ఎమ్మెల్సీ చల్లా భేటీ?



అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 14స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచింది కేవలం రెండే స్థానాలు అవి కూడా నడిగడ్డలోని అలంపూర్, గద్వాల్. ఇటీవలే రాష్ట్రంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలతో గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కారు దిగి హస్తం పార్టీలో చేరిపోయారు. ఇక అదే బాటలో గద్వాల్ కు అనుకోని ఉన్న అలంపూర్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే విజేయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి సైతం కాంగ్రెస్ లో చేరతారని జోరుగా ప్రచారం సాగుతోంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి భేటీ అవ్వడం ఈ ప్రచారానికి బలమైన ఆధారాలు లభించినట్లు అయ్యింది. అలంపూర్ నియోజకవర్గానికి చెందిన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ చల్లా సీఎం ను కలిశారని చెబుతున్నప్పటికీ, అసలు కారణం పార్టీలో చేరికపై ఇరువురు చర్చించారని టాక్ నడుస్తోంది. ఇక త్వరలోనే ముహూర్తం చూసుకొని కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని నియోజకవర్గంలో చర్చల మీద చర్చలు నడుస్తున్నాయి. ఎమ్మెల్సీ చల్లా తోపాటు ఆయన అనుచరుడు అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు సైతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారని జోరుగా ప్రచారం నడుస్తోంది.బీఆర్ఎస్ పార్టీకి ప్రస్తుతం ఉన్న ఏకైక ఎమ్మెల్యే విజేయుడు సైతం పార్టీ మారితే త్వరలోనే పాలమూరు జిల్లా నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున శాసనసభకు ప్రాతినిధ్యం ఉండకపోవచ్చు. అదే జరిగితే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని షాక్ తగిలినట్టేనని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి. ఇప్పటికే వరుస ఎన్నికల్లో ఓటమితో కుంగిపోతున్న బీఆర్ఎస్ శ్రేణులకు ఈ పరిణామాలు మూలిగే నక్కపై మూడో తాటిపండు పడ్డట్టు ఉంటుదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతమెంతో ఘనం వర్తమానం మాత్రం శూన్యం అన్నట్లు ఉంది ప్రస్తుతం ఉమ్మడి పాలమూరు జిల్లాలో గులాబీ పార్టీ పరిస్థితి. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు జిల్లాలో బీఆర్ఎస్ ను ఖాళీ చేసేలా కనిపిస్తున్నాయి..!

'కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉంటుంది..

- బీఆర్ఎస్‌లో విలువ ఉండదు
- ఎమ్మెల్యే దానం నాగేందర్

టి మీడియా, జూలై 12,హైదరాబాద్ :

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వాక్యాలు చేశారు. త్వరలో బీఆర్ఎస్?ఎల్పీ కాంగ్రెస్?లో విలీనం కాబోతుందన్నారు. ఇక ఆ పార్టీలో మిగిలేది నలుగురు ఎమ్మెల్యేలు మాత్రమే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్?లో హిమాయత్ నగర్ డివిజన్?కు సంబంధించిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కేటీఆర్ కార్పొరేట్ కంపెనీ లాగా నడిపారని విమర్శించారు. కేసీఆర్?ను కలవాలంటే ఎమ్మెల్యేలకు అపాయిట్మెంట్ కూడా దొరికేది కాదని ఆరోపించారు. ఒకవేళ దొరికినా.. గంటల తరబడి వైట్ చేయించేవారన్నారు.కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఉంటుందని చెప్పారు. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్?లో చేరుతున్నారని వివరించారు. బీఆర్ఎస్?పై నమ్మకం లేకనే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్?లో ఎమ్మెల్యేలను పురుగుల్లా చూసేవారన్నారు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్. అందుకే విలువ లేని చోట ఉండలేక కాంగ్రెస్?లో చేరుతున్నారని చెప్పారు. కాంగ్రెస్?లో అందరికి విలువ ఉంటుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎమ్మెల్యేలకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఉండేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గం అభివృద్ధి చేద్దాం అంటే అసలు ఫండే లేదని ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కొంత మంది మంత్రులు, ఎమ్మెల్యేలు వేల కోట్లు దోచుకున్నారని కీలక ఆరోపణలు చేశారు. వాటి వివరాలు త్వరలో బయటపెడతామన్నారు. ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి ఆరు నెలల్లో అధికారంలోకి వస్తామని మేకపోతు గంభీరం చూపిస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు.

కాలయాపన చేసేందుకే అభిప్రాయ సేకరణ

- రైతుల ముసుగులో కాంగ్రెస్ నాయకులు

టీ మీడియా, జులై 12, వనపర్తి బ్యూరో :

రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకూ,సాగు అవుతున్న ప్రతీ గుంటభూమికి రైతు భరోసా ఇవ్వాలి.జర్నలిస్టులకు చేసిన అవమానం పట్ల ప్రభుత్వం స్పందించి క్షమాపణ చెప్పాలని నందిమల్ల.అశోక్ బిఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ డిమాండ్ చేశారు .రైతు భరోసా పై అభిప్రాయ సేకరణలో బాగంగా ఉమ్మడి జిల్లా రైతుల సమావేశం ఒక ప్రహసనంగా,వెంకట్కుబడిగా నిర్వహించారు.వ్యక్తిగతంగా రైతుల దగ్గరకు వెళ్లి అభిప్రాయాలు సేకరించాల్సిన సబ్ కమిటీ అత్యంత భద్రత నడుమ,రైతుల ముసుగులో నిర్ణయించిన కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల,ప్రభుత్వ మద్దతుదారుల అభిప్రాయాలు విని ముగించాడాని సబ్ కమిటీ రైతుల ముఖాముఖి సంభాషణలు బయటి ప్రపంచానికి తెలియ జేసే జర్నలిస్టులపై ఆంక్షలు విధించి లోపలికి అనుమతించకపోవాడిని బి.ఆర్.యస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది.సాదక బాధలు చెప్పి పరిష్కారం కోసం వస్తె అనుమతి లేదని ఆరుబయట రైతులను అడ్డుకోవడాని బి.ఆర్.ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది ,ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అందరి రైతులకు పరిమితి లేకుండా సాగులో ఉన్న ప్రతీ గుంటకు రైతు భరోసా ఇవ్వాలని కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని రైతు కూలీలకు భీమా సౌకర్యం కల్పించాలని షరతులు లేకుండా 2లక్షల ఋణ మాఫీ చేయాలని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో రైతులు ప్రజా సంఘాల మద్దతుతో బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఆదుకోండి..లేదా డెత్ ఇంజక్షన్ ఇవ్వండి

- చావు కోరుకుంటున్న యువకుడు

టి మీడియా, జూలై 12,నల్లగొండ:

మరణాన్ని కావాలని ఎవరు ఆహ్వానించరు..! ఎన్ని కష్టాలు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మరణాన్ని ఎదుర్కొంటారు. కానీ ఓ యువకుడు మాత్రం మెర్సీ కిల్లింగ్ కోసం ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నాడు. ప్రభుత్వం చేయూతనిచ్చి నన్ను ఆదుకోవాలి.. లేదా డెత్ ఇంజక్షన్ కు ఇచ్చి ఈ నరకం నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నాడు. ఆ యువకుడికి వచ్చిన కష్టం ఏంటి? ఆ యువకుడు ఎదుర్కొంటున్న నరకం ఏంటో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!చూడడానికి బాగానే కనిపిస్తారు. మంచంపై నుంచి కాలు కింద మోపలేరు. చేతులు పైకెత్తలేరు. దేనినీ పట్టుకోలేరు. వారి పనులు వారు చేసుకోలేరు. ఏ తోడు లేకుండా ఇంచు కూడా కదల్లేరు. ఒక్క మాటలో చెప్పాలంటే. యుక్త వయసున్న పసి పిల్లలు వారు. కండరాల క్షీణత వ్యాధి అంటే శరీరంలో ప్రతి కండరం క్షీణించిపోతుంది. కండరాలు క్షీణించి కాలు కదపడం, చేతులు లేపడం లాంటి కదలికలు కనుమరుగు అవుతుంది. అరుదైన జన్యు సంబంధిత వ్యాధుల్లో ఇది ఒకటి. ఈ వ్యాధి 15 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వయసులో ఎప్పుడైనా వచ్చే అవకాశముంది. ఇటువంటి వ్యాధి నల్లగొండ చెందిన యువకుడికి వచ్చింది.నల్లగొండకు చెందిన 44 ఏళ్ల గోపాల్ 25 ఏళ్లుగా మస్క్యులర్ డ్రిస్టోపీ (కండరాల క్షీణత) వ్యాధితో బాధపడుతున్నారు. గోపాల్ ఇంటర్, ఐటీఐ పూర్తి చేసి 2000లో ఆర్టీసీలో ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగం రావడంతో ఫిజికల్ టెస్టులో భాగంగా వైద్య పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ కు పంపించారు. అక్కడ పరీక్షించగా గోపాల్ కు మస్క్యులర్ డ్రిస్టోపీ వ్యాధి ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో ఆయన ఆర్టీసీలో ఉద్యోగం కోల్పోయా.డు తరువాత ఆరు నెలల కాలంలోనే వ్యాధి తీవ్రమై కండరాలు క్షీణించి జీవచ్ఛవంలా మారాడు. కదలలేక నడవలేక, కాళ్లు, చేతులు పనిచేయక మాటకే పరిమితమయ్యారు.అతనికి అన్నీ తానైన కన్నతల్లి.. జీవచ్ఛవంలా మారి నడి వయసుకు వచ్చిన కుమారుడికి 75 ఏళ్ల వృద్ధురాలైన తల్లి అంజమ్మ ఒక్కతే దిక్కు. తల్లికి కుమారుడు చేదోడు వాదోడుగా ఉండాల్సిన వయసులో తల్లే తన కుమారుడికి సపర్యలు చేస్తూ కంటికి రెప్పలా చూసుకుంటోంది. బిడ్డ అనుభవిస్తున్న నరకం చూడలేక తాను చనిపోతే బాగుండునని ఆ తల్లి కన్నీటి పర్యంతమవుతోంది. చేతికి ఎదిగిన నడి వయసు కొడుకు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో మంచానికి పరిమితం కావడంతో ఆ తల్లి వేదన వర్ణనాతీతం. తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని, కేవలం ఇద్దరి పెన్షన్ తో బతుకుతున్నామని చెబుతున్నారు. తనకు ఆసరాగా ఉండాల్సిన కొడుకుకు తాను సపర్యాలు చేయలేకపోతున్నానని వాపోతున్నారు. ఈ కష్టాలను తాళలేక తాను తన కొడుకు ఏదైనా మందు తాగిచనిపోవాలనిపిస్తోందని తల్లి అంజమ్మ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నరకం నుంచి విముక్తి కల్పించండి..

25 ఏళ్లుగా తాను అనుభవిస్తున్న నరకం నుంచి విముక్తి కల్పించాలని ప్రభుత్వాన్ని గోపాల్ వేడుకుంటున్నారు. కేవలం ప్రభుత్వం ఇచ్చే వికలాంగుల పెన్షన్ 4 వేల రూపాయలే తమకు ఆధారమని, తమకు ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోవాలని, లేదంటే తనకు డెత్ ఇంజక్షన్ ఇచ్చి ఈ నరకం నుంచి విముక్తి కల్పించాలని బాధితుడు గోపాల్ వేడుకుంటున్నారు. మెర్సీ కిల్లింగ్ కోసం కలెక్టర్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి వరకు దరఖాస్తు చేస్తానని, దీనిపై తన అడ్వకేట్ పనిచేస్తున్నారని గోపాల్ చెబుతున్నారు. తాను మరణిస్తే తన భౌతికకాయాన్ని మస్క్యులర్ డిస్టోపీ వ్యాధి నయం చేసే మందును కనుగొనేందుకు పరిశోధనకు ఉపయోగించాలని కోరుతున్నారు. దాతలు ముందుకొచ్చి ఫోన్ నంబర్ 9182241141 (గూగుల్, ఫోన్ పే)కు ఆర్థిక సాయం చేయాలని ధేయపడుతున్నారు.

కేర్ టేకర్‌ను నియమించాలి..!

కండరాల క్షీణత వ్యాధితో రాష్ట్రవ్యాప్తంగా 6,000 మంది బాధితులు ఉన్నారు. కండరాల క్షీణతతో మంచం పడుతున్న వ్యాధిగ్రస్తులకు సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేర్ టేకర్‌ను నియమించాలని గోపాల్ విజ్ఞప్తి చేస్తున్నాడు. వృద్ధాప్యంలో ఉన్న తన ఇంట్లో తల్లి సేవలందిస్తున్నారు. కానీ, కొంతమంది వ్యాధిగ్రస్తుల ఇళ్లలో సేవ చేసే వారు లేనందున కేర్ టేకర్‌ను గాని, కేర్ టేకర్ అలవెన్స్ గాని మంజూరు చేసి ఆదుకోవాలని కోరాడు. ఈ వ్యాధితో బాధపడుతున్న వారిలో అత్యధికులు అవివాహితులు. ఒంటరి వారుగా గుర్తించి రేషన్ కార్డును అందజేస్తే ప్రభుత్వం ప్రవేశపెట్టిన మరికొన్ని పథకాలకు అర్హులయ్యే అవకాశముందన్నాడు. డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యమిచ్చి నీడ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాడు.

పెన్షన్‌ను 15 వేలకు పెంచాలి..

రాష్ట్రంలో కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు కూడా 4,000 రూపాయల పెన్షన్ మాత్రమే వస్తోందని గోపాల్ చెబుతున్నాడు. ఏపీలో ఈ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం 15,000 రూపాయల పెన్షన్ ఇస్తోందని, ఇక్కడ కూడా అలానే మంజూరు చేయాలని కోరారు. ఈ వ్యాధిగ్రస్తులకు సపర్యాలు చేయడానికి కుటుంబ సభ్యులు లేని వారికి ప్రభుత్వం కేర్ టేకర్ ను నియమించాలని గోపాల్ కోరుతున్నారు.

విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ

- పట్టణ అవోపా అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు

టీ మీడియా, జులై 12, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవోపా ఆధ్వర్యంలో ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశామని పట్టణ అవోపా అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు . దాదాపు పది సంవత్సరాల నుండి అవోపా ఆధ్వర్యంలో మెరిట్ వచ్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమెంటోలు విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో సంబు వెంకటరమణ, కటకం శ్రీధర్, లగిశెట్టి శ్రీనివాసులు, వాసు, ఉప్పల భాస్కర్, దోమశివ, పరమేష్, సురేష్ బాబు పాల్గొన్నారని ఆయన తెలిపారు . ఈ మేరకు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వనపర్తి పట్టణ అవోపాకు కృతజ్ఞతలు తెలిపారు.

'అమరావతి మేజిక్ ఫెస్టివల్' కు ఖని ఇంద్రజాలికులు

- విశిష్ట మెజీషియన్ అవార్డు అందుకోనున్న మేజిక్ రాజా

టీ మీడియా, జులై 12, గోదావరిఖని ప్రతినిధి:

ఏపీ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న ఆదివారం ఆంధ్రప్రదేశ్ గుంటూరులో జరగనున్న 40వ ఇంద్రజాల మహోత్సవం (రూబీ జూబ్లీ)..అమరావతి మేజిక్ ఫెస్టివల్ కు స్థానిక ఇంద్రజాలికులు మేజిక్ రాజా, మేజిక్ హరి హాజరుకానున్నారు. దాదాపు 42 సంవత్సరాలుగా ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలందిస్తున్నందుకుగాను ఈ ఉత్సవంలో నిర్వాహకులు, అతిథుల చేతుల మీదుగా మేజిక్ రాజాకు 'విశిష్ట మెజీషియన్' అవార్డును ప్రధానం చేయనున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాల నుండి 150 మందికి పైగా ఇంద్రజాలికులు హాజరవుతున్న ఈ ఉత్సవంలో ఇంద్రజాల రంగంలో కొత్తగా వచ్చిన అంశాలపై శిక్షణ, సీనియర్లకు, జూనియర్లకు పోటీలు, ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలందిస్తున్న వారికి పురస్కారాల ప్రదానోత్సవం, సన్మాన-సత్కారాలు ఉంటాయన్నారు. తమతోపాటుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఎస్.మల్లేశం, యతిరాజ్ కాస, ఎన్. మల్లేశం, కాంతారావు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు మేజిక్ రాజా తెలిపారు.

స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన రాష్ట్రస్థాయి బృందం

టీ మీడియా, జులై 12, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో గల స్కానింగ్ సెంటర్లు శ్రీనివాస స్కానింగ్ సెంటర్, సుధా నర్సింగ్ హోమ్, మౌనిక స్కానింగ్ సెంటర్, సృష్టి నర్సింగ్ హోమ్లను ప్రజా వైద్యశాల స్కానింగ్ సెంటర్ ను రాష్ట్రస్థాయి అధికారుల బృందం డాక్టర్ మాధవి లత ప్రొఫెసర్ ఆఫ్ మహాత్మా గాంధీ మెటర్నటీ హాస్పిటల్ నోడల్ పర్సన్ ఆఫ్ పి సి పి ఎన్ డి టి, డాక్టర్ భాస్కర్ నాయక్, జిల్లా ఎగ్జిక్యూటివ్ వైద్యాధికారి తనిఖీ చేసి శ్రీనివాస స్కానింగ్ సెంటర్ నందు క్వాలిఫైడ్ కలిగిన స్టంట్ లను వినియోగించాలని, సృష్టి హాస్పిటల్ నందు స్కానింగ్ చేసే ప్రదేశంలో దేవుని ఫోటోలు తీసివేయాలని ఆదేశించడం జరిగింది. అన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు, ప్రోగ్రాం అధికారి మంజుల , జిల్లా మాస్ మీడియా అధికారి చంద్రయ్య, జిల్లా డేటా మేనేజర్ వెంకటకృష్ణారెడ్డి పాల్గొనడం జరిగింది.

కోట్లు విలువ చేసే మార్కెట్ భూములు మాయం

దర్జాగా భూమి కబ్జా తెర వెనుక దాగున్నది ఎవరు

టీ మీడియా, జులై 12, వనపర్తి బ్యూరో :

పేదవాడికి సెంటు భూమి ఇవ్వాలంటే సవాలక్ష ప్రశ్నలు అడిగి కాళ్లరిగేలా ప్రభుత్వ అధికారులు కార్యాలయాల చుట్టూ తిప్పుకొంటారు.ఈ మధ్యకాలంలో మండలానికో భూ బకాసురుడు తయారయ్యాడు. చిన్నపిల్లలు చాక్లెట్లు చప్పరించేసినట్లు ఖాళీ జాగాల్లి మాయం చేసి మింగేస్తున్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలోకి ఆసియాలోనే రెండో పెద్ద మార్కెట్‌గా తెలంగాణకు మంచి పేరుగాంచిన వ్యవసాయ మార్కెట్ ఖతర్నాక్ పేరు రావడంతో బ్రిటిష్ కాలంలో వ్యవసాయ మార్కెట్ కు సెకండ్ బొంబాయి గా పేరు 1953 సంవత్సరంలో వనపర్తికి చెందిన రాజు రాజరామేశ్వరరావు 353 ఎకరాలను వనపర్తి రోడ్ మదనాపురం వ్యవసాయ మార్కెట్ కు డొనేషన్ గిప్టుగా ఇచ్చారు.అలాంటి మార్కెట్ కోట్లు విలువైన భూములను మార్కెట్ అధికార యంత్రాంగం కాపాడలేక పోతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ మార్కెట్ అధికారులు మద్దతు ఉండడంతో భూకబ్జాదారులు విలువైన భూములను ఆక్రమించి,బెదిరించి,వివాదాలు సృష్టించి సెటిల్ మెంట్ల ద్వారా భూములను లాక్కుంటున్నారని మండలం ప్రజలు ఆరోపణలు. అధికారులు మార్కెట్ భూములు కబ్జా అయిన విషయం తెలిసిన కూడా పట్టించుకోవడం లేదని ప్రజలు చెబుతున్నారు.పలుమార్లు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోకుండా ఏదో ఒకటి చెప్పి దాటా వేస్తున్నారని అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో అన్ని తెలిసిన ఉన్నత అధికారులు స్పందించడం లేదంటే ఆంతర్యం ఏంటో అని ప్రజలుచర్చించుకుంటున్నారు.అవి కోట్ల రూపాయల విలువ చేసే మార్కెట్ భూములు ఈ భూములపై భూ కబ్జాదారుల కన్ను పడింది.సర్వే నెంబర్లలో తమకు భూమి ఉన్నట్టు రికార్డుల్లో చూపుతూ, వాస్తవంలో మాత్రం తప్పుదోవ పట్టించి భూముల్లో పాగా వేస్తున్నారు.కోట్ల విలువ చేసే భూములను అప్పనంగా హాంఫట్ చేసేందుకు పావులు కదుపుతున్నారు.గతంలో మార్కెట్ అధికారులు సర్వేలో మిగులు భూముల కబ్జా వెల్లడి కాగా, హద్దులు పాతి వాటిపైన మార్కెట్ భూములు అని అందరికీ కనిపించేలా హెచ్చరిక బోర్డులను రాశారు.మార్కెట్ హెచ్చరిక బోర్డుల్నే పీకేసి నచ్చిన భూమిని చెరబడుతున్నారు.మార్కెట్ అధికారులు ఏమీ చేయలేక చేతులు కట్టేసుకుంది.కబ్జా చేసే వారంతా అధికారులు రాజకీయ నాయకుల అండదండలు ఉన్న బడ పెట్టుబడుదారులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులే కావడంతో అధికారుల సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావు తీస్తుందని ప్రజలు వాపోతున్నారు.ప్రభుత్వ సూచిక బోర్డులను తొలగిస్తూ ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తున్న భూబకాసురులు పై జిల్లా అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఖాళీ స్థలాలను ఆక్రమించి అమ్మకాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.నేరుగా రిజిస్టరు చేయకుండా అగ్రిమెంట్ల ద్వారానే అమ్మకాలు చేస్తున్నారని మండలం ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. మార్కెట్ భూములకు టోకన్ అడ్వాన్స్ ఇచ్చి అగ్రిమెంటు చేసుకున్నట్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని మండల ప్రజలు చెప్పుకుంటున్నారు.ఈ కథనంపై అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లోలోపల కప్పి పుచ్చుకుంటారా వేచి చూడాల్సిందేనని గ్రామ ప్రజల నుంచి వినిపిస్తున్న మాటలు.ఇప్పటికైనా జిల్లా మార్కెట్ ఉన్నతాధికారులు స్పందించి మార్కెట్ భూమిని కబ్జా నుంచి విముక్తి చేసి ప్రజావసరాలకు వినియోగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పిఆర్ఓ పై అగ్రహం వ్యక్తం చేసిన జర్నలిస్టులు

టీ మీడియా, జులై 12, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో శుక్రవారం క్యాబినెట్ సబ్ కమిటీ ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులతో రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మీడియా మిత్రులకు డిపిఆర్ఓ ఆహ్వానించారు. కాని రైతు భరోసా సమన్వయ కార్యక్రమానికి అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకి అందరూ రావలసిందిగా మెసేజ్ ద్వారా అందరికీ డిపిఆర్ఓ సమాచారం ఇవ్వడం జరిగింది.

ఇదే సమాచారాన్ని పోలీస్ సిబ్బందికి ఇవ్వకపోవడంతో అక్రిడిటేషన్ చూపించిన కూడా అక్కడ ఉన్న ఎస్ఐ వారిని లోపలికి రానివ్వకుండా అడ్డుకోవడం జరిగింది. హాల్ ఫుల్ అవడంతో జర్నలిస్టులకు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవని వారిని లోపలికి అనుమతించలేదని పోలీసులు తెలియజేశారు. డిపిఆర్ఓ నిర్లక్ష్యం వల్ల పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకపోవడం, కార్యక్రమానికి పిలిచిన జర్నలిస్టులు అందరికీ కనీసం కుర్చీలు కూడా ఏర్పాటు చేయలేదని ఫోన్ చేసిన కూడా స్పందించలేదని కార్యక్రమానికి పిలిచి అవమానించారని కొందరు జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు మరోసారి ఇలా జరగకుండా చూడాలని జర్నలిస్టులు కోరారు.

మహానందిలో సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు..

టీ మీడియా, జూలై 12, మహానంది:

ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో శుక్రవారం సుబ్రహ్మణ్యస్వామి వారికి అత్యంత ప్రీతికరమైన ఆషాఢ శుద్ధ షష్ఠి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. క్షేత్రంలోని నాగలింగ వృక్షం వద్ద గల నాగులకట్ట దగ్గర, ఆవుపాలతో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో మెరసిన పేదింటి ఆణిముత్యాలు

- ఆదర్శంగా నిలిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థినులు

టీ మీడియా, జూలై 12, మహానంది:

మహానంది మండల కేంద్రమైన ఎం.తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్లో పదో తరగతి చదివిన ఇద్దరు విద్యార్థినులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు వచ్చినట్లు ప్రిన్సిపల్ లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. నంద్యాలకు చెందిన లలిత, వహీదా తిమ్మాపురంలోని మోడల్ పాఠశాలలో, ఇటీవల పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఆర్ జియుకెటి విడుదల చేసిన సెలెక్షన్ లో డి.వహీదా ట్రిపుల్ ఐటీ నూజివీడు, జి.లలిత ట్రిపుల్ ఐటీ శ్రీకాకుళం క్యాంపస్ లలో సీట్లు సాధించి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సంవత్సరం విద్యార్థుల హౌస్ లకు, పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రత

వనపర్తి డిపిఆర్వో చర్యలు ఆక్షేప నీయం

● టీ మీడియా డిజిటల్ కుటుంబం

టీ మీడియా, జూలై 12,హైదరాబాద్ :

ప్రభుత్వం కు,మీడియా కు అవసరం అయిన సమాచారం అందించి,ప్రచురణ,ప్రసారం లు వినియోగం ద్వారా ప్రజలకు విస్తృత స్థాయి లొ సమాచారం చేరే వేసే బాధ్యత ల్లో ఉన్న వన పర్తి జిల్లాసమాచార అధికారి చర్యలు అక్షేప నీయం గా ఉన్నాయి అని టీ మీడియా (డిజిటల్)కుటుంబం చైర్మన్,ఇండిపెండెంట్ జర్నలిస్ట్ శానగ పాటి మురళి కృష్ణ అన్నారు.డిపి ఆర్వో చర్యలు రూల్స్ కి,కొన్ని సందర్భంల్లో చట్ట విరుద్ధం గ ఉన్నాయి అన్నారు.అక్రిడెషన్ కార్డు ఉంటే జర్నలిస్ట్ అని అతనీకి మాత్రమే సమాచారం తెలుసు కొవడానికి /సేకరణ కు /పొంద డానికి అర్హులు అని ప్రభుత్వ ఆదేశాలు,చట్టము ఉంటే బహిర్గతం చెయ్యాలి అన్నారు.డిజిటల్ యుగం లొ కార్పొరేట్ మీడియా కి ఊడిగం చేసే చర్యలు సరి కాదు అన్నారు.ఎన్ని రకాల మీడియా ప్రస్తుతం ఉంది.డిజిటల్ మీడియా 2021 గైడ్ లైన్స్, ఆర్ ఎన్ ఐ 2024గైడ్ లైన్ లు ముందు డిపి ఆర్వో అధ్యయనం చేసి, అందరి లొ అవగాహ న కల్పించాల్సిన భాద్యత డిపి ఆర్వో ది అన్నారు.అక్రమంగా తప్పుడు వివరాలు తో అక్రి డేషన్ కార్డు లు పొందిన మీడియా సంస్థ ల నియంత్రణ బాధ్యత డిపి ఆర్వో ది అన్నారు.వనపర్తి జిల్లాలో ప్రింట్ కి అనుమతి ఆపై అక్రిడేషన్ కార్డు లు పొందిన మీడియా కార్యాలయం లు స్థానికం గ వారి పత్రిక పై ముద్రణ చేసిన అడ్రెస్ లొ ఉన్నాయ అన్నది క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తే టీ మీడియా కుటుంబ సభ్యులు కూడా వెంట వస్తరు అన్నారు. డిజిటల్ మీడియా (అన్టైన్ కంటే ట్)వారికీ అక్రి డేషన్ కార్డు లు రావు అని వాక్యానం చేసారు.ఇవ్వ వద్దు అని జీవో ఉందా.ఇవ్వాలి అని 2023మార్చి లొ కేంద్ర అక్రి డేషన్ కమిటీ సిఫార్స్, ప్రతీ అధికారి క కార్యక్రమం కు డిజిటల్ మీడియా ని కూడ పిలవాలి అని కేంద్ర ఎన్నికల సంఘం గైడ్ లైన్స్ కూడా డిపి ఆర్వో తెలుసు కోవాలి అన్నారు.బాధ్యతాయుత హొదా లొ ఉన్న రెండు తెలుగు రాష్ట్ర ల జిల్లా సమాచార అధికారులు నిబంధనలు మెరకు నడుస్తున్న డిజిటల్ మీడియా ని,వృత్తి దారుల పట్ల చిన్న చూపు చూస్తున్న రు అని ఇది ప్రభుత్వం కు చెడ్డ పేరు,ప్రజలకు ఇబ్బంది కరం అని మురళీ కృష్ణ అన్నారు.డిజిటల్ మీడియా 2021గైడ్ లైన్ ప్రకారం ఉన్న మీడియా వివరాలు ప్రతీ జిల్లాలో డిపి ఆర్వో లు నమోదు చేసి వారికీ సమచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేసారు.

పూర్వ వీఆర్వోల సమస్య పరిష్కారం చేస్తాం

● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టీ మీడియా, జులై 12, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లాలోరైతు భరోసా పథకం పై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఉన్నత సమావేశం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి హాజరైన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వనపర్తి జిల్లా పూర్వ విఆర్ఓలు కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి మీ ఫైల్ సర్క్యులేట్ లో ఉంది త్వరలో మీ సమస్య పరిష్కారం అవుతుంది అని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పూర్వ విఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చలకూర పరమేశ్వర్, కిరణ్ కుమార్ రెడ్డి, కిషన్ రావు, స్వాతి, శ్రీశైలం, గోపాల్ రావు, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలిపిన డిహెచ్పిఎస్ నాయకులు

టీ మీడియా, జులై 12, గోదావరిఖని ప్రతినిధి:

బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని ప్రధాన చౌరస్తాలో ఏఐటీయూసీ నాయకులు దీక్షలు చెబుతున్న వారికి మద్దతుగా డిహెచ్పిఎస్ నాయకులు గురువారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ నాయకులు మద్దెల దినేష్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానానికి భాజపా ప్రభుత్వం అవలంబిస్తుందని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రశ్నించలేకపోతుందన్నారు. బొగ్గు గనుల శాఖ మంత్రి తెలంగాణ రాష్ట్ర ముద్దుబిడ్డ కిషన్ రెడ్డి ఉన్నప్పటికీ సింగరేణికి జరుగుతున్న అన్యాయాన్ని మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయకుంటే ఈ నెల 17న యావత్ సింగరేణి కార్మికులు ఒకటై సమ్మె చేపడుతుందన్నారు. 50 రోజుల పాటుగా చేసిన సమ్మె కారణంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, అలాంటిది బొగ్గు గనుల వేలం నిర్ణయంపై సమ్మె పునరావృతం అవుతుందన్నారు.

రోడ్డు ఆక్రమించిన దుకాణ యజమానులపై చర్యలు

● టీటీడీ ఈవోజె.శ్యామలరావు

టీ మీడియా, జూలై 12, తిరుమల :

తిరుమల లో దుకాణాల యజమానులు పాదచారుల రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం అధికారులతో కలిసి ఈవో వరాహస్వామి విశ్రాంతి భవనం, ప్రధాన షాపింగ్ కాంప్లెక్స్ లలోని దుకాణాలను తనిఖీ చేశారు.షాపింగ్ కాంప్లెక్స్ వరండాలో సరకులను నిల్వ ఉంచి, భక్తుల రాక పోకలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న దుకాణదారులను, షాపింగ్ కాంప్లెక్స్ చుట్టుపక్కల అనధికారిక తట్టలు, హాకర్లకు నోటీసులు అందజేయాలని సూచించారు. ఇందులో భాగంగా షాపుల లైసెన్స్‌లు, సంబంధిత ధృవీకరణ పత్రాలను ఆయన పరిశీలించారు.తిరుమలలో పరిశుభ్రతతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో యాత్రికులు షాపింగ్ చేసే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ ను తీర్చిదిద్దాలనే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. త్వరలో అనధికారిక తట్టలు, హాకర్ల లైసెన్సులను తనిఖీ చేసి ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు గోకులంలోని సమావేశ మందిరంలో జేఈవో వీరబ్రహ్మంతో కలిసి టీటీడీ రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలపై ఈవో సమీక్షా సమావేశం నిర్వహించారు.

గడ్డి మందు తాగి యువకుడు ఆత్మహత్య

● ప్రియురాలు ఇంటి ముందు డెడ్ బాడీతో ధర్నా..

టీ మీడియా, జూలై 12, వేములవాడ :

ప్రేమ విఫలమవుతుందన్న మనస్థాపనతో ప్రియుడు నాలుగు రోజుల క్రితం గడ్డి మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో ప్రియురాలు ఇంటి ముందు మృతదేహంతో ధర్నా చేసిన సంఘటన వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పాలకుర్తి లింగయ్య, పద్మ దంపతుల కుమారుడు ప్రశాంత్ (22) తన ప్రియురాలు కోసం జూలై 5 న గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. చికిత్స పొందుతూ శుక్రవారం ఎల్లారెడ్డిపేట లోని అశ్విని హాస్పిటల్ లో మృతిచెందాడు. ప్రశాంత్ కుటుంబ సభ్యులు మృతదేహాన్ని అదే గ్రామానికి చెందిన నాగుల లింగయ్య ఇంటి ముందు మృతదేహాన్ని వేసి కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. నాగుల లింగయ్య కూతురు, కొడుకు చేయవట్టే 3 నెలల్లోనే తన కూతురు నవ్య, కుమారుడు ప్రశాంత్ చనిపోయారు. మృతదేహాన్ని ఇంటి ముందు వేసి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అందోళనను విరమించడానికి ప్రయత్నించిన కూడా ఫలితం లేకుండా కుటుంబ సభ్యులు ఆందోళన చేయడంతో నూలకమర్రి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

ప్రజలను అప్రమత్తంగా ఉంచండి..

● జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి..

టీ మీడియా, జూలై 11, మహానంది:

మండలంలోని అన్ని శాఖలవారు ప్రజలకు చిరుత సంచారం గురించి అవగాహన కల్పించి, అటవీ ప్రాంతంలోకి వెళ్లకుండా చూడాలని నంద్యాల జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానందిలోని తహసిల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల వారితో చిరుత సంచారం పై సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. చిరుత పులిని బంధించేందుకు త్వరగా ఏర్పాట్లు చేయాలని ఫారెస్ట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అదేవిధంగా మహానంది గ్రామ పరిసరాల్లో రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ శాఖల వారిచే టీం లుగా ఏర్పడి ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని అన్నారు. పంచాయతీ పరిసరాలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని గ్రామ పరిసరాల్లోచెత్త డంపింగ్ ఏర్పాటుచేసి, వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. అటవీ శాఖ అధికారి అనురాగ్ మీనా మాట్లాడుతూ.. చిరుతను బంధించేందుకు ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు ఇంకా రాలేదని, అంతవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అడవిలోకి ఎవరు కూడా వెళ్లవద్దని జాగ్రత్తలు తెలిపారు. ఆలయ అధికారులు మాట్లాడుతూ.. ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు భక్తులకు, గ్రామస్తులకు తెలిసే విధంగా మైక్ ద్వారా హెచ్చరికలు జారీ చేస్తూ ఉంటాము అన్నారు.పులి సంచరించిన ప్రదేశాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల అటవి శాఖ అధికారి అనురాగ్ మీనా, ఆర్డిఓ మల్లికార్జున రెడ్డి, నంద్యాల తాలూకా రూరల్ సిఐ శివకుమార్ రెడ్డి,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దినేష్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, తహసిల్దార్ రామచంద్రుడు, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఈ ఓ ఆర్ డి శివ నాగజ్యోతి, డిఆర్ఓ హైమావతి, మహానంది ఆలయ ఏఈవోలు ఓ. వెంకటేశ్వర్లు, మధు, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ సెషన్‌లో బ్యాంకింగ్ చట్టాలకు సవరణలు

టీ మీడియా, జూలై 12, న్యూఢిల్లీ :

బ్యాంకింగ్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసే దిశగా మోడీ ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో బ్యాంకింగ్ చట్టాల సంస్కరణలను ముందుకు తీసుకురావడానికి ప్రభుత్వం బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, ఇతర చట్టాలకు సవరణలు ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. ఇవే కాకుండా, ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ కోసం బ్యాంకింగ్ కంపెనీస్ (ఎక్విజిషన్ అండ్ ట్రాన్స్‌ఫర్ అండర్ టేకింగ్స్) యాక్ట్ 1970, బ్యాంకింగ్ కంపెనీస్ (ఎక్విజిషన్ అండ్ ట్రాన్స్‌ఫర్ అండర్‌టేకింగ్స్) యాక్ట్ 1980లలో సవరణలు అవసరమని ఆ వర్గాలు తెలిపాయి.ఈ చట్టాలు రెండు దశల్లో బ్యాంకుల జాతీయీకరణకు దారితీస్తాయని, బ్యాంకుల ప్రైవేటీకరణ కోసం ఈ చట్టాల్లోని నిబంధనలను మార్చాల్సి వుందని పేర్కొన్నాయి. ఈ సవరణలను పార్లమెంటు ఆమోదించినట్లయితే, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని బ్యాంకులలో ప్రభుత్వ ఆధీనతను 51 శాతం కంటే తక్కువకు తగ్గించవచ్చని ఆ వర్గాలు తెలిపాయి.ఈ నెల 22న ప్రారంభంకానున్న పార్లమెంటు సమావేశాలు జులై 23న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాలు ఆగస్టు 12న ఆర్థిక బిల్లు ఆమోదంతో ముగుస్తాయి.2021 శీతాకాల సమావేశాల్లో ఈ చట్టాలకు సవరణలు చేయాలని మోడీ ప్రభుతం జాబితా చేసింది. కానీ ఈ బిల్లులను ప్రవేశపెట్టలేదు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2021-22 బడ్జెట్‌ను సమర్పిస్తూ.. ప్రభుత్వ రంగ బ్యాంకుల (పిఎస్‌బి) ప్రైవేటీకరణను ప్రకటించారు. ఐడిబిఐ బ్యాంక్ కాకుండా 2021-22లో రెండు పిఎస్‌బిలు, బీమా కంపెనీని ప్రైవేటీకరించాలని తాము ప్రతిపాదిస్తున్నామని అని ఆమె పేర్కొన్నారు.

సినిమా చూస్తూ అదే స్టైల్‌లో మర్డర్ స్కెచ్

● థియేటర్లో కత్తిపోట్లు పొడిచిన సంఘటన

టీ మీడియా, జూలై 12, వర్ధన్నపేట :

సినిమా థియేటర్లో కత్తిపోట్లు పొడిచిన సంఘటన వరంగల్ జిల్లాలో కలకలం రేపింది. భారతీయుడు.2 సినిమా చూస్తూ అచ్చం ఆ సినిమాలో సీన్ తరహాలోనే ఓ యువకుడిని అదే తరహాలో పొడిచేశారు. ప్రాణాపాస్థితిలో ఉన్న యువకుడిని ప్రేక్షకులు ఆస్పత్రికి తరలించారు. పాత కక్ష తీర్చుకోవడానికి భారతీయుడు 2 సినిమాను మర్డర్ స్పాట్‌గా ఎంచుకోవడం సంచలనంగా మారింది.ఈ దారుణ సంఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో జరిగింది. మధ్యాహ్నం భారతీయుడు 2 సినిమా చూస్తుండగా కత్తిపోట్లు కలకలం రేపాయి. విజయ్ అనే యువకుడిపై కృష్ణ అనే మరో యువకుడు విచక్షణారహితంగా కత్తితో పొడిచాడు. అచ్చం కమలహాసన్ స్టైల్ లోనే కృష్ణ కత్తితో మెరుపు దాడి చేశాడు. విజయ్ తన స్నేహితులతో కలిసి భారతీయుడు 2 సినిమా చూస్తూ ఆ సినిమాలోకంలో మునిగిపోయాడు. ఈ క్రమంలో కత్తితో విరుచుకుపడిన కృష్ణ అతన్ని విచక్షణారహితంగా పొడిచి కసి తీసుకొని అక్కడి నుండి పారిపోయాడు.కత్తిపోట్లకు గురైన విజయ్ పరిస్థితి విషమంగా ఉండడంతో సినిమా చూస్తున్న ప్రేక్షకులు అతన్ని ఆసుపత్రికి తరలించారు. కత్తితో పొడిచిన కృష్ణ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. దాడికి పాల్పడిన కృష్ణ స్వస్థలం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం కాగా, కత్తిపోట్లకు గురైన విజయ్ తొర్రూర్ మండలం అమ్మపురం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. వీరిద్దరి మధ్య పాత కక్షలు ఉండట్లుగా తెలుస్తోంది. విషయం తెలుసుకున్న వెంటనే రంగంలో దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నదిలో పడ్డ రెండు బస్సులు

65 మంది మిస్సింగ్..

టీ మీడియా, జులై 12, నేపాల్:

నేపాల్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కొండచరియలు విరిగిపడడంతో రెండు బస్సులు త్రిశూలి నదిలో పడిపోయాయి. రెండు బస్సుల్లో కలిపి 65 మంది ప్రయాణికులు ఉండగా.. వారు నీటిలో గల్లంతయ్యారు. ఇవాళ తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో ఈ ఘోరం చోటుచేసుకుంది.నదిలో గల్లంతైన ప్రయాణికుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు. కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకు త్రిశూలి నది ఉప్పొంగి ప్రవహిస్తోందని అధికారులు చెప్పారు. త్రిశూలి నదికి రెండువైపులా కొండలు ఉండగా.. ఓ కొండను ఆనుకుని నారాయణ్ ఘాట్ %-% మగ్లింగ్ రోడ్ ఉంటుంది. ఇవాళ తెల్లవారుజామున బస్సులు ఈ రోడ్ పై వెళుతుండగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో బస్సులు అదుపుతప్పి నదిలో పడ్డాయని అధికారులు వివరించారు.ఈ ప్రమాదం గురించిన సమాచారం అందగానే పోలీసులు, సైన్యం స్పందించాయని, సహాయక చర్యలు చేపట్టాయని పేర్కొన్నారు. బోట్లతో త్రిశూల్ నదిలో గాలిస్తున్నారని వివరించారు. అయితే, వరద ఎక్కువగా ఉండడంతో గాలింపు కష్టంగా మారిందని తెలిపారు. కాగా, కొండచరియల కారణంగా నారాయణ్ ఘాట్ %-% మగ్లింగ్ రోడ్ ప్రస్తుతం బ్లాక్ అయిందని స్థానిక ఎస్పీ భవేష్ రిమాల్ వివరించారు.

గడ్డ బస్వాపూర్‌లో మొహరం పండుగ కు సిద్ధమైన పిర్లు

టీ మీడియా జూలై 12 చిన్నంబావి:

చిన్నంబావి మండలం గడ్డ బస్వాపూర్ గ్రామం లో పీర్ల చావిడి లో పిర్లను కొలుపు తీర్చి ప్రత్యేక పాతలు నిర్వహించారు.అలాగే గ్రామం లో మొహరం పండుగ సందర్భంగా దాతల సహకారంతో నూతన ఉషెన్ భాషా అనే పీరు ను తయారుచేయించి గ్రామానికి తీసుక వచ్చారు.ఈ సందర్భంగా ముజావర్లు మాట్లాడుతూ ఈనెల 13 న అల్లేభా పీరు, 14 న అల్లెగ్బర్ పీరు, 15 న చిన్న ఉషేన్ సాబ్ పీరు, 16 న పెద్ద హుస్సేన్ సాబ్ పీరు, 17 న మొహరం కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులు కులమతాలకు అతీతంగా మోహరం వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధల తో జరుపుకుంటారని, ఇప్పటి కే గ్రామం లో పండగ వాతావరణం నెలకొందని, అగ్ని గుండాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పాతలు నిర్వహిస్తున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

మొహరం పండుగకు ముస్తాబైన పీర్లు

టీ మీడియా, జూలై 12, మహానంది:

మహానంది మండలం మేజర్ గ్రామపంచాయితీ గాజులపల్లె గ్రామంలో పీర్లను మఖానాల్లో కొలుపు తీర్చి ప్రత్యేక పతేహాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముజావర్లు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈనెల 14న చిన్న సరిగెత్తు,15న మధ్య సరిగెత్తు,16 న పెద్ద సరిగెత్తు,17 ఏటికి వెళ్లే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు కులమతాలకు అతీతంగా మోహరం వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. అగ్నిగుండాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

అత్యాచార ఘటన దోషులను కఠినంగా శిక్షించాలి

- ఆత్మకు శాంతి చేకూరాలని క్యాండిల్ ప్రదర్శన

టీ మీడియా, జూలై 12, మహానంది:

చిన్నారి వాసంతి అత్యాచార ఘటన దోషులను కఠినంగా శిక్షించాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు,మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జయరాం అన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్టలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, చనిపోయిన వాసంతి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు. బాల్య ,విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లు నేర్పే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధతీసుకోవాలని, అందుకు తల్లిదండ్రులు, ప్రభుత్వాలు కూడా ప్రోత్సాహాన్ని అందించాలని ఉన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కోటకొండ భాష, మద్దిలేటి, సిపిఎం నాయకులు మద్దిలేటి, డివైఎఫ్ఐ నాయకులు నాగార్జున, రైతులు బాల మద్దయ్య , రామకృష్ణ, గ్రామ మహిళలు,మహాలక్ష్మి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వణికిపోతున్న పల్లె..

-సీజనల్ వ్యాధుల విజృంభణ

టీ మీడియా, జూలై 12, హైదరాబాద్ :

వర్షాకాలం మొదలైంది అంటే సీజనల్ వ్యాధులకి వెల్కమ్ చెప్తూ ఉంటాయి.. ప్రతి ఇంట్లో జ్వరము దగ్గు జలుబు వంటి వైరల్ జ్వరాలతో జనాలను పట్టి పీడిస్తుంటాయి. ఇప్పటికే వ్యాధుల భారిన పడిన వారు ఆసుపత్రుల్లో క్యూ కడుతున్నారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణీ మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. జ్వరం, గొంతు నొప్పి, వాంతులతో ఆసుపత్రుల్లో చేరుతున్నారు. ఏ హస్పిటల్‌లో తొంగి చూసిన రోగుల క్యూ లైన్ కనిపిస్తుంది.ఈసారి డెంగీ దండెత్తుతోంది. రాష్ట్రంలో చాలా ఆస్పత్రిలో వైరల్ ఫీవర్స్ తో వచ్చే రోగులే కనబడుతున్నారు. ఇక హైదరబాద్‌లో కూడా వీటి ప్రభావం అధికంగానే ఉంది. పది రోజులుగా ఈ కేసులు మరింత పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లో అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతోడెంగీకేసులుఎక్కువవుతున్నాయి. అయితే గతంతో పోలిస్తే డెంగ్యూ కేసులు కాస్త తక్కువ ఉన్నాయని వైద్య శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 2023 జూన్ మాసంలో 284 కేసులు నమోదు కాగా%ొ% 2024 జూన్ లో 263 కేసులు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు.

కాల్పుల కలకలం..

పోలీసుల అదుపులో ముగ్గురు

టీ మీడియా, జూలై 12, హైదరాబాదు:

లో మరోసారి పోలీసు కాల్పుల కలకలం రేపింది. నాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఓ వ్యక్తిని పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే ఆ వ్యక్తి తప్పించుకునే ప్రయత్నంచేయడంలో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో వ్యక్తికి గాయాలు అయ్యాయి. అతన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.పోలీసులు స్నాచింగ్ ముఠాపై మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. దీంతో దొంగలు కత్తులు, గొడ్డళ్లతో పోలీసులపై ఎదురుదాడికి దిగారు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి 1.15 గంటలకు నాంపల్లి రైల్వే స్టేషన్ దగ్గర చోటు చేసుకుంది. అయితే నిందితులను పట్టుకునేందుకు స్పెషల్ డికాయిటీ టీమ్ ప్రయత్నించింది. పోలీసులపై దొంగలు ఎదురు దాడికి దిగడంతో గాల్లో కాల్పులు జరిపారు. ఈఘటనలోపోలీసులుముగ్గురినిఅదుపులోకితీసుకున్నారు.ఇదిలా ఉండగా, చైన్ స్నాచర్ల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఒక వైపు దొంగల ముఠాలు ఇళ్లల్లో చొరబడి దొచుకుంటుంటే.. మరో వైపు ఈ చైన్ స్నాచర్లు పెరిగిపోతున్నారు. వారిని అరికట్టేందుకు పోలీసులు అనునిత్యం ప్రత్యేక నిఘా పెడుతున్నారు. ఇందులో భాగంగా నాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఈ దొంగలను పట్టుకునే ప్రయత్నిం చేశారు పోలీసులు. దీంతో వారు పోలీసులపైనే కత్తులు, గొడ్డళ్లతో ఎదురు దాడికి దిగేందుకు ప్రయత్నించగా, పోలీసులు కాల్పులు జరపాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలుస్తోంది.